18వ
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా



## ఘనంగా వాడపల్లి వెంకటేశ్వరుని
# కళ్యాణ ఉత్సవాలు ప్రారంభం..

- సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న ఆలయ పరిసరాలు
- లక్షలాదిగా తరలి వస్తున్న భక్తజనం
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే బండారు, డిప్యూటీ కమిషనర్ చక్రధర్‌రావు

మిగతా 2 లో..



## యువత ఉన్నత లక్ష్యాలతో
# దేశాభివృద్ధి సాధ్యం

**–జె.డి. లక్ష్మీనారాయణ**

**రాజానగరం,మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు మనల్ని చూసి గర్వపడటం, చదువుకున్న విద్యాసంస్థకు ముఖ్య అతిథులుగారావడం, మన సంతకాలు ఆటోగ్రాఫ్ లుగా మారడం వంటి మూడు లక్ష్యాలు యువత లక్ష్యంగా పెట్టుకోవాలని, ఇటువంటి ఉన్నత లక్యాలతో దేశాభివృద్ధి సాధ్యపడుతుందని జె.డి.లక్ష్మీ నారాయణ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో దేశ నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై ఇంట్రాక్షన్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, జె.డి.లక్ష్మీనారాయణ ఐ.పి.ఎస్. హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రోగ్రామ్ ప్రారంభిం చారు. ఈసందర్భంగా వీసీ మాట్లాడుతూ యువత



ఒకదేశం యొక్క బలం మరియు పురోగతికి మూల స్థంభాలుగా ఉంటారన్నారు. సమాజాలలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో యువకులు గణ నీయమైన పాత్రపోషించారని చరిత్రను గుర్తుచేశారు. భారతదేశంలో

- తరువాయి 2లో..

దేవదాయ ధర్మదాయశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.



## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
వాడపల్లి, ఆత్రేయపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, +918855 271888 +91 94910 00085

" ఏడు వారముల వాడపల్లి వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం "

కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్నను దర్శించండి
శుభ ఫలితాలు పొందండి.

వాడపల్లి, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం Online టిక్కెట్లు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, దేవదాయ శాఖ అధికారిక Website : aptemples.ap.gov.in ద్వారా అష్టోత్తరం టిక్కెట్లు, విశిష్ట దర్శనం టిక్కెట్లు Online ద్వారా పొందవలెను.

మరిన్ని వివరములకు WhatsApp : +91 9491000085 కు మెసేజ్ మాత్రమే పంపవలసినదిగా మనవి.

సదా శ్రీ స్వామి వారి సేవలో... కోనసీమ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు

www.vsvstemple.com aptemples.ap.gov.in eovdpl@gmail.com Konaseema Tirumala Vadapalli

# మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి బలవద్ధకరమైన ఆహారం తీసుకోవాలి

**- ఆరోగ్యవంతమైన పిల్లల పుడితే ఆరోగ్యవంతమైన సమాజం ఉంటుంది**

**- ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏపీ ఎం.ఎస్.ఆర్.యు సంఘం పిలుపు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కాకినాడ రాగంపేట రెల్లి వీధి అంగన్వాడి సెంటర్ సమీపంలో గర్భిణీలు బాలింతలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత సి.వెంకటరావు వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పుల్ల దేవి స్వప్నిక మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి మంచి పౌష్టికాహారం, పండ్లు, ఆకుకూరలు, మాంసం కృతులు సమృద్ధిగా తీసుకోవాలని దానితోపాటు గుడ్లు, పాలు క్రమం తప్పకుండా ప్రతిరోజు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు మంచినీరు సమృద్ధిగా తీసుకోవాలని అన్నారు. వీటితోపాటు మంచి విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యకరమైన శిశు వు జన్మిస్తారని తెలియజేశారు. ప్రసవానంతరం బాలింతలు అన్ని రకాల ఆహారములు సమృద్ధిగా తీసుకోవచ్చని బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లిపాలను ఇవ్వాలని అన్నారు. తల్లి బిడ్డలకు ఇచ్చే పాల నుంచే అన్ని రకాల పోషకాలు ఎదుగుదలకు అందుతాయని అందుచేత తల్లి కూడా పౌష్టికాహారం తీసుకోవడంలో ఏమాత్రం వెనకాడకూడదని అలా తీసుకున్న నాడే ఆరోగ్యకరంగా బిడ్డలు ఎదగడానికి, ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీ పద్మ మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలలు వచ్చిన తర్వాత తల్లిపాలను నిలిపివేసి మెత్తటి ఆహారం బిడ్డకు తినిపించాలని ప్రతి నెల బరువు పెరిగే విధంగా మంచి పౌష్టికాహారం బిడ్డలకు అందించాలని కోరారు. అప్పుడే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని తెలియ జేశారు. అనంతరం ఏపీ ఎంఎస్ఆర్‌యు సంఘం వారు ఏర్పాటు చేసిన ఫ్రూట్స్‌ని గర్భిణీలు, బాలింతలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వందన సమర్పణ సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ చేశారు. ఆయన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆంధ్రప్రదేశ్ సేల్ రిప్రజెంటేటివ్ యూనియన్ వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం చాలా మంచిదని ఈటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి గర్భిణీలకు, బాలింతలకు మంచి అవగాహన తీసుకురావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నగరనాయకులు మేడిశెట్టి వెంకటరమణ, ఏపీ ఎంఎస్ఆర్‌యు నాయకులు వర్మ,అప్పారావు,స్వామి, శ్యామ్, శ్రీనివాస్, ప్రేమ్, గణేష్, అంగన్వాడి టీచర్లు, జ్యోతి, రమ, సుఫాయ్ బేగం, అనంతలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాకలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ

**ఎటపాక, మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, నెల్లిపాక ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బందితో కలిసి వైద్యాధికారులు డా.విష్ణుప్రియ, డా.నాగమణి ఆధ్వర్యంలో నెల్లిపాక పిహెచ్‌సి నుండి మెయిన్ సెంటర్ వరుకు ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.విష్ణుప్రియ మాట్లాడుతూ ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నినాదం ఏ తల్లీ జన్మనిస్తూ మరణించరాదు అని, అలాగే ఏ బిడ్డా జన్మిస్తూ మరణించరాదు అని, ఈ లక్ష్యం నెరవేరాలంటే సమాజం లో ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలను అరికట్టడానికి కృషి చేయాలని, ఆరోగ్య రీత్యా చట్టరీత్యా వివాహ వయసు అబ్బాయికి 25, అమ్మాయికి 21 నిండిన తరువాత మాత్రమే పెళ్ళి చేయాలని, అందుకు విరుద్ధంగా జరిగే వివాహలను తప్పనిసరిగా అరికట్టగలిగితేనే సాధ్యమని, అలానే ఆరోగ్య వంతమైన



సమాజాన్ని,ఆరోగ్య వంతమైన భవిష్యత్తును సాధించుకోగలమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్ అరుంధతి, సూపెర్వైజర్ సీతమ్మ, ఏఎన్ఎం లు,హెల్త్ అసిస్టెంట్స్, ఫార్మస్ట్, ఎల్ టిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐటీడీఏలో 'నవోదయం 2.0' గోడ పత్రిక విడుదల



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో 'నవోదయం 2.0' గోడ పత్రిక విడుదల కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ చేతులమీదుగా నవోదయం 2.0 గోడ పత్రికను విడుదల చేయడం జరిగిందని రంపచోడవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా పిఓ సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమంపై ఎక్సైజ్, పోలీసు, అటవీ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే నవోదయం కార్యక్రమం మొదలైనప్పటి నుండి నాటు సారా తయారీ, అమ్మకాలపై దాడులు ఉధృతం చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసుల్లో భాగంగా నాటు సారా తయారీదారులకు ముడి సరుకైన బెల్లాన్ని సరఫరా చేస్తున్న బెల్లం వ్యాపారస్తులు నలుగురు పై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే నాటు సారా కేసుల్లో ముద్దాయిలపై చట్టాలు కఠినంగా ఉంటాయని, కేసులో నమోదైన ప్రతి ఒక్కరిని బైండోవర్ చేస్తున్నామని, అలా బైండోవర్ చేసిన ముద్దాయి మరలా పట్టుబడితే మండల తహసిల్దార్ ఎదుట హాజరు పరిచి ఒక లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఇద్దరు ముద్దాయిలు బైండోవర్ అతిక్రమించి ఉన్నారని, వారిని తహసిల్దార్ ఎదుట హాజరు పర్చి జరిమానా విధించడం జరుగుతుందని తెలపారు. అలాగే సోమవారం జరిపిన దాడులలో రెండు కేసులు నమోదు చేసి నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. వారిలో ఇద్దరు బెల్లం వర్తకులు ఉన్నారని, ముద్దాయిలు నుండి 20 లీటర్ల సారా స్వాధీనం పరుచుకొని, 1800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగిందని, ముద్దాయిలను రిమాండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు. నవోదయం 2.0 పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో రంపచోడవరం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగ రాహుల్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## చదలాడలో ఆక్వాజోన్‌పై అవగాహన సభ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ మరియు మత్స్య శాఖ అధికారి కృష్ణారావుల ఆదేశాల మేరకు మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.లావణ్య, మత్స్య శాఖ ఇన్‌స్పెక్టర్ కె.ప్రకాశరావుల పర్యవేక్షణలో పెద్దాపురం మండలం చదలాడ గ్రామంలో ఆక్వాజోన్ గ్రామ సభ నిర్వహించారు. దీనిలో భాగంగా ఆక్వాజోన్‌కు సరిహద్దులలో ఉన్న ఆక్వాజోన్‌లో లేని చెరువులను మరియు పొటెన్షియల్ ఏరియాలను గుర్తించి, ఆక్వాజోన్‌లో చేర్చుటకు ఈ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఆక్వా రైతులు, మత్స్య శాఖ సిబ్బంది పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6 అర్జీలు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాల యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆ ర్ ఎ స్ ) కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆర్డీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, హెచ్‌డబ్లూఓలు రమేష్, అబ్బులు, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30లోపు పన్ను చెల్లించేవార్కి 5శాతం రిబేటు - కమీషనర్



**పెదా ్దపురం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2025 –26 సం.నికి సంబంధించి నటువం టి ఆస్థి పన్నులను ఏప్రిల్ నెల 30వ తేదిలోపు ఒకేసారి చెల్లించేవార్కి ఆస్థి పన్నుపై 5శాతం రిబేటు పొందవ చ్చునని మున్సిపల్ కమీషనర్ కె.వి.ప ద్మావతి తెలిపారు. ఈ నెలాఖరులోపు చెల్లించేవారికి మాత్రమే ఈ రిబేటు అందనుందని, ప్రజలకు డిమాండ్ నోటీసులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలు ఇంటి పన్ను నెంబర్ లేదా డోరు నెంబరుతో పన్నులు చెల్లించవచ్చునని, కావున పట్టణ ప్రజలు 5శాతం రిబేటును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## హైస్కూల్ క్రీడా మైదానాన్ని ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**- సూర్య కథనానికి స్పందించిన అధికారులు**

**- క్రికెట్ శిక్షణ కోర్టును తొలగించాలని నిర్మాణదారునికి ఆదేశాలు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానాన్ని ఆక్రమిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుం టామని కొత్త పేట మండల విద్యాశాఖ అధికారి ఎమ్. హరిప్రసాద్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో కొంతమంది వ్యక్తులు అనుమతులు లేకుండా క్రికెట్ శిక్షణ కోర్టును(క్రికెట్ నెట్ ప్రాక్టీసు కోర్టు) నిర్మించారు.దీంతో ఆక్రమణలకు గురవుతున్న హైస్కూల్ క్రీడా మైదానం అనే శీర్షికతో నేటి దినపత్రిక సూర్యలో వార్తా కథనం వెలువడింది.ఈ కథనానికి స్పందించిన అధికారులు సోమవారం హైస్కూల్ క్రీడా మైదానంలో అనధికారికంగా నిర్మించిన క్రికెట్ నెట్ ప్రాక్టీసు కోర్టును విద్యాశాఖ అధికారి హరి ప్రసాద్,ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ పరిశీలిం చారు. అనంతరం నిర్మాణదారుడికి క్రికెట్ కోర్టును వెంటనే తొలగించమని ఆదేశించినట్లు తెలిపారు.లేకపోతే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ క్రికెట్ కోర్టు నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవని తెలియజేశారు.క్రీడా మైదానం పై దృష్టి సారించి పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

# మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యం





**- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్య జీవనం గడుపవచ్చునని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2025 సందర్భంగా సూర్య గ్లోబల్ హాస్పిటల్స్ & ది టీమ్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన & 2కె నడకను నాగమల్లితోట టీమ్ హాస్పిటల్ నందు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి చిన్న వయసు నుండి విలువలతో కూడిన బలమైన గట్టి పునాది వేయాలని సూచించారు. ప్రతిరోజూ వ్యాయామం, పోషకాలు కలిగిన సంప్రదాయ ఆహారం తీసుకోవాలని అన్నారు. సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్, చైర్మన్ సూర్య గ్లోబల్ అండ్ టీం హాస్పిటల్స్ ప్రముఖ అవార్డు విన్నర్ ఐకాన్ ఇన్ సర్జికల్ అంకాలజి, ఆంధ్ర ప్రదేశ్ డాక్టర్‌వీర్రాజు మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోవాలని శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలం టే పోషకాలతో కూడిన ఆహారం, వ్యాయామం దినచర్యలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇంటి పునాది గట్టిగా ఉంటేనే ఇల్లు ఎక్కువ రోజులు దృఢంగా ఉండగలదని అదే రీతిలో ప్రతి మనిషి చిన్న వయసు నుండి అనగా పుట్టిననాటి నుండి పౌష్టిక ఆహారం తింటూ సమయానికి రక్షణ టీకాలు వేయించుకుంటూ భవితవ్యాన్ని బలపరుచు కోవాలని ఆ ఉద్దేశంతోనే ది టీమ్ హాస్పిటల్‌ని స్థాపించడం జరిగిందని తెలియజేసినారు. అంతేకాకుండా అందులో భాగంగా ప్రతి ఒక్కరికి చిన్న పిల్లలు మొదలుకొని పెద్దల వరకు ఎటువంటి రుగ్మత అయిన ఛేధించేందుకు, నయం చేయటానికి లేటెస్ట్ టెక్నాలజీ రోబోటిక్ సర్జరీని మొదలుపెట్టడం జరిగిందని, వైద్యం కొరకు దూరప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేదని, మన కాకినాడలోనే అత్యంత విలువలతో కూడిన టెక్నాలజీ, అనగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తోటి ఒక గొప్ప నైపుణ్యతతో, వినూత్నమైన రీతిలో రోబోటిక్స్ చికిత్స మొదలు పెట్టినారని అందులో భాగంగా జనరల్ సర్జరీ, గైనకాలజీ, ఆంకాలజీ అన్ని విభాగాలలో మనిషికి అతి నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించడం జరుగుతుందని తెలియజేసనారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా లైఫ్ స్టైల్ క్లినిక్ ద్వారా ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తున్నారని, పౌష్టికాహార నిపుణులు చక్కగా అందరికి అవగాహన, ఆరోగ్యం గురించి ఆహార పద్ధతుల గురించి తెలియజేస్తారని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నారని తద్వారా అనేక మందికి ఆరోగ్యం యెడల అవగాహన కల్పించాలని తన ముఖ్య ఉద్దేశంగా తెలియజేశారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరికి అందుబా టులో అతి తక్కువ ధరలో, దాదాపు రూ.8000 ల ఖరీదు చేసే పరీక్షలు అన్నీ కేవలం రూ.999 లకే ప్రతి ఒక్కరికి అందుబాటులో తెచ్చి, చక్కటి ఆరోగ్యాన్ని ఇచ్చి వారికి సేవలు అందించాలనే ఉద్దేశంతో హెల్త్ ప్యాకేజీలు పెట్టడం జరిగిందని తెలిపారు. అనేక విభాగాల్లో ఈఎస్ఐ, ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందిస్తున్న టువంటి ఏకైక హాస్పిటల్గా సూర్య గ్లోబల్&ది టీమ్ హాస్పిటల్ అన్నారు. కార్యక్రమంలో డా.అడ్డాల సత్యనారాయణ, డా.చప్పిడి వెంకటేశ్వరరావు,రాజా, తిరుపతి రావు, వైద్యులు,నర్సింగ్ విద్యార్థులు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బధిర విద్యార్థులకు ఉచితంగా మొబైల్ ఫోన్లు అందజేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా భిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహకార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జరుగుతున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఆరుగురు బధిరులకు రూ.15 వేలు విలువైన మొబైల్ ఫోన్లు ఉచితంగా అందజేసారు.

కార్యక్రమంలో జెడ్పీ సీఈవో, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహకార సంస్థ ఇన్చార్జి ఏడీ లక్ష్మణరావు, సూపరింటెండెంట్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సహజ సేంద్రియ వ్యవసాయం... మానవాళి మనుగడకు భరోసా

**- జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** సహజ సేంద్రియ వ్యవసాయం తోనే భూసార సంరక్షణ, ఆరోగ్య భద్రత తో పాటుగా మానవాళి మనుగడకు భరోసా ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ ఉద్యాన మార్కెటింగ్ రైతు సాధికారత, మున్సిపల్, స్వచ్ఛంద సంస్థలు, డ్వాక్రా, మెప్మా రిసోర్స్ పర్సన్‌లు, రైతు బజార్ ఎస్టేట్ అధికారులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో సేంద్రీయ ఉత్పత్తుల సాగు, మార్కెటింగ్, వినియోగంపై ఆమె సమీక్షించారు. పెరుగుతున్న ఆరోగ్య సమస్యలకు పరిష్కారం సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలను పండించడమే ఏకైక మార్గమని, భవిష్యత్తులో పెట్టుబడి రహిత ప్రకృతి సేంద్రియ పద్ధతిలో సాగును అవలంబిం చాలన్నారు. ప్రకృతి సేద్య విధానాలు ద్వారా సాగు క్షేత్రాలు చిన్న చిన్న కుటుంబాలలో టెర్రస్ గార్డెన్స్ పెంపకంపై స్వయంగా కంపోస్టును ఇంటిలోని తడి చెత్తతో తయారు చేసుకునే విధంగా ప్రోత్సహిస్తూ టెర్రస్ గార్డెన్సును పెంచడం ద్వారా ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేసే కూరగాయలను పండించుకుని ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని ఆమె ఆకాంక్షించారు. పట్టణ ప్రాంతాలలో తడి చెత్త వ్యర్థాలను కంపో స్టుగా రూపొందించుకొని ఆ కంపోస్టుతో టెర్రస్ గార్డెన్స్ పెంచుకునే గుడ్ ప్రాక్టీసెస్ అవలంబించే దిశగా రిసోర్స్ పర్సన్లు కృషి చేయాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థలు వీటి పెంపకానికి అనువైన సాంకేతికతను మెన్యూర్ తయారీ విధి విదానాలపై తగిన సహకారం అందిస్తారన్నారు. తద్వారా పట్టణాలలో వ్యర్ధ పదార్థాలు తగ్గటమే కాకుండా ప్రజలకు నాణ్యమైన ప్రకృతి కూరగాయలు లభిస్తాయన్నారు. ప్రకృతి సహజ ఉత్పత్తులైన పంటలను రైతు బజార్లలో విక్రయించాలని సూచించారు. దేవాలయాలను ప్రసాదాలు ఉచిత భోజన ఏర్పాట్లలో పురుగు మందు అవశేషాలు రహిత సహజ ఉత్పత్తులను తప్పనిసరిగా వినియోగిం చాలని ఆదేశించారు. అయితే సాధారణ ఉత్పత్తుల కనీసం మద్దతు ధరల కంటే వీటిని 10శాతం అదనంగా ధర చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. ప్రజలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలన్నింటికీ సహజ వ్యవసాయమే దివ్యౌషధం అనే సందేశాన్ని విశ్వవ్యాప్తం చేయాలని సూచించారు. కంపోస్టింగ్ మరియు పంట మార్పిడి వంటి పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యంగా ఉండి సేంద్రీయ పండ్లు, కూరగాయలు ధాన్యాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు వంటి అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. పోషకాలతో కూడిన ఈ ఉత్పత్తులలో ఆరోగ్య ప్రయోజనాలు మెండుగాఉండడంతోపాటు ఆరోగ్యం, పర్యావరణం వంటిబహుళ ప్రయోజనాలు ఓనగూరడంతోపాటుగా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయన్నారు. ప్రభుత్వ శాఖలైన ఉద్యాన ఆత్మ, వ్యవసాయ రైతు సాధికార సంస్థ ఈ ఉత్పత్తులను విరివిగా ప్రోత్సహించి మానవ శ్రేయస్సుకు దోహదపడాలన్నారు. మున్సిపల్ అధికారులు టెర్రస్ గార్డెన్స్ యొక్కప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన పెంపొందించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, మార్కెటింగ్ అధికారిని కే.విశాలాక్షి, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.సత్యనారా యణ, రైతు సాధికార సంస్థ ప్రతినిధి శ్రీనివాస్, కృషివల సంస్థ ప్రతినిధి అడ్డాల గోపాల కృష్ణ, మున్సిపల్ కమిషనర్ కే.వి.వి. ఆర్.రాజు, రిసోర్స్ పర్సన్ పూర్ణిమ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వాహన దొంగలు అరెస్ట్

**- 12 వాహనాలు స్వాధీనం**



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** యు.కొత్తపల్లి మండలం కొమరగిరి శివాల జగనన్న లేఔట్ లో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరగడంతో ఇరువురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాత్రి యు.కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఉప్పాడ గ్రామానికి చెందిన సూరాడ బాబు, చింతకాయల ఏసుబాబు ఇరువురి దగ్గర నుండి 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇటీవల ఎండపల్లి గ్రామంలో నూకాలమ్మ జాతరలో ఒక ద్విచక్ర వాహనం చోరీ చేశారని అన్నారు. అయితే అప్పటినుండి విచారం చేపట్టగా యు.కొత్తపల్లి మండలంతోపాటు పిఠాపురం మండలం, గొల్లప్రోలు, తొండంగి, కాకినాడ మండలాల్లో ఇరువురు చోరీలకు పాల్పడినట్లు తెలియజేశారు. ఇద్దరు వ్యక్తుల దగ్గర నుండి చోరీ గురైన 12 మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. సీఐ వెంట యు.కొత్తపల్లి ఎస్సై వెంకటేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 11 తేదీన పోలవరం ఆర్ &ఆర్ పై ఉలుమూరు, చుటూరు గ్రామాల్లో గ్రామసభలు



**చింతూరు,మేజర్‌న్యూస్ :** చింతూరు మండలంలోని 11తేదీన ఉలుమూరు, చూటూరు గ్రామాల్లో పోలవరం మొదటి ఫేజ్-1బి లో ముంపుకు గురి అవుతున్న 32 గ్రామాలలో భాగంగా భూసేకరణ మరియు ఆర్ & ఆర్ గ్రామ సభలు నిర్వాసితుల యొక్క గ్రామాలలో నిర్వహిస్తున్నట్టు చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈగ్రామ సభలో ఆర్&ఆర్ ప్యాకేజీ వివరాలు మరియు భూమికి భూమి, ఆర్&ఆర్ కాలనీలకు భూమి వంటి అంశాలపై గ్రామ సభ నిర్వహించడం జరుగుతుంది. అని అన్నారు.

అదే విధంగా ఈ గ్రామ సభలో ఆర్ & ఆర్ ప్యాకేజీ కి అర్హుల మరియు అనర్హుల వివరాలు వెల్లడించడం జరుగుతుంది అని అన్నారు. ఆర్ & ఆర్ ప్యాకేజీ సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే అదే గ్రామ సభలోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి అర్జీ సమర్పించవచ్చు అని అన్నారు. కావున గ్రామస్తులు అందరూ ఈ గ్రామ సభలో పాల్గొని గ్రామ సభలని విజయవంతం చెయ్యాలని ఆ గ్రామ ప్రజలను కోరారు.

## జర్నలిస్టును పరామర్శించిన మంత్రి సుభాష్



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** సీనియర్ పాత్రికేయులు చొల్లంగి అప్పాజీ మాతృమూర్తి యోగిని ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మల్లుల పోలయ్య, మల్లుల రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుపూడి శ్రీనివాసరావు, చొల్లంగి రాధాకృష్ణ, చొల్లంగి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడండి





- ఎమ్మెల్యే పంతం నానాజీని కోరిన సర్పంచ్ బెజవాడ
- ఆకుపచ్చ రంగులో ఉన్న త్రాగు నీటిని ఎమ్మెల్యేకి చూపించిన బెజవాడ
- రెండు నెలల్లో త్రాగునీటి,రోడ్లు, డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తా...
- భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే పంతం..

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ని తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ సోమవారం మండల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో త్రాగునీటి సమస్యపై సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ ఎమ్మెల్యేతో మాట్లాడుతూ 1,50,000 మంది జనాభా ఉన్న రూరల్ మండలంలో గత రెండు నెలలుగా ఏడిబి రోడ్లు విస్తరణ పనుల్లో భాగ ంగా వాటర్ పైప్లైన్ తీయడం వల్ల నీటి కొరతకు ఇబ్బంది ఏర్పడిందని, ముఖ్యంగా మా తిమ్మాపురం గ్రామంలో పండూరు కుళాయి చెరువు నుండి వచ్చే వాటర్ ఆకుపచ్చ రంగులు ఉంటుందని ఆ నీటిని ప్రజలు ఉపయోగించుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని, దానికి తోడు



పైపు లైన్ తరచూ రిపేర్ రావడంతో రిపేరు చేయడానికి నాలుగు రోజులు సమయం పడుతుందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన వాటర్ ప్రింటర్రైజేషన్ అవ్వటం లేదు అన్నారు. మండల పరిషత్ నిధులు నుండి త్రాగునీటి సమస్యపై దృష్టి పెట్టి అలాగే పండూరు పంపింగ్ స్కీం ప్రక్షాళన చేయాలని, పూర్తిస్థాయిలో వాటర్ అందించాలని కోరుతూ ఆకుపచ్చ రంగులో ఉన్న త్రాగునీటిని ఎమ్మెల్యేకి చూపించి సమస్య పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ రెండు నెలల్లో త్రాగునీటి, రోడ్లు, డ్రైవ్ మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా పూర్తిచేస్తా అని పూర్తిస్థాయిలో మండల ప్రజానీకానికి ఫిల్టర్ వాటర్ అందిస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే నానాజీ సానుకూలంగా స్పందించడంతో మండలంలోని గ్రామ సర్పంచ్ లు అంతా అర్షధ్వనాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అంత్యక్రియల ఆర్థిక సహాయం



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం బూరుగువాయి గ్రామంలో నూప వీరభద్రం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. వీరభద్రం తల్లిదండ్రులు అతి చిన్న వయసులోనే మరణించడంతో తన బాబాయ్ ఇంటి వద్ద ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల కాలంలో కొంత కాలంగా అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారికి సహాయం అందించాలని తెలుగుదేశం పార్టీ లక్ష్మీపురం పంచాయతీ కమిటీ సభ్యులు సంప్రదించగా, వారు వెంటనే స్పందించి అంత్యక్రియల సహాయార్థం రెండు వేల రూపాయలు మరణించినవారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కణితి మధు, తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి వెంకన్న, ఉండేటి రమేష్, గ్రామస్తులు సవలం ధర్మయ్య, నుపా రామకృష్ణ, పరిషిక చిన భద్రయ్య, శొందే నాగేశ్వరావు, కురుసం రాజు, నుప రాము తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు



రంపచోడవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ, ఐటీడీఏ ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ నిర్వహించారు. ఈవారం వివిధ సమస్యలపై 49 దరఖాస్తులు రావడం జరిగిందని పిఓ సింహాచలం తెలిపారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని బొడ్డగండి పంచాయతీ పాలగడ్డ నుండి బొడ్డగండి వరకు 15 కిలోమీటర్ల మెటల్ రోడ్డు ప్రారంభించి మధ్యలో పనులు ఆపివేయడం జరిగిందని, వెంటనే ప్రారంభించి రోడ్డు పనులు పూర్తి చేయాలని సారంకోట అబ్బాయి రెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. రాజఒమ్మంగి మండలం గడవకుర్తి పంచాయతీ పరిధిలోని దోనెలపాలెం గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని గడవకుర్తి పంచాయతీ సర్పంచ్ యస్.చంద్రుడు దరఖాస్తు అందజేసారు. మారేడుమిల్లి మండలం డి.వెలమలకోట పంచాయతీ పరిధిలోని గుర్రమామిడి గ్రామంలో అక్రమ నిర్మాణాలు వెంటనే ఆపివే యాలని గుర్రమామిడి గ్రామానికి చెందిన పీసా ఉపాధ్యక్షులు బలిజే చిన్నారెడ్డి, ఇర్ల సన్యాసిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం బి.వెలమలకోట గ్రామంలో సుమారు నాలుగు ఎకరాల భూమి సమస్య పరిష్కరించాలని కారం బాపనమ్మ దరఖాస్తు అందజేసారు. వై.రామవరం మండలం పాతకోట పంచాయతీ పరిధిలోని గుడ్లవాడ నుండి పాతకోట వరకు ఏడు కిలోమీటర్ల మెటల్ రోడ్డుకు ఒక కిలోమీటర్ ఫారెస్ట్ క్లియరెన్స్ మంజూరు చేసి మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పాతకోట పంచాయతీ సర్పంచ్ గొర్లె రేవతి, వంతల మహేంద్ర, కిలో సీతారాం, బొడ్డ నాయక్ సారంగ వినతి పత్రాన్ని అంద జేశారు. ఇంకా పలు సమస్యలు పరిష్కరించాలని గిరిజనులు వినతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యం.రుక్మాండయ్య, పశుసంవ ర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఎడియం అండ్ హెచ్ఓ డాక్టర్ జి.శి రీష,డిఎల్డిఓ కె.కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గాబ్రి యల్, వెం కటసుబ్బయ్య, రవికుమార్,ఉపాధి హామీపథకం ఏపిడి జి.శ్రీని వాస రావు,తాసిల్దార్ పి.రామకృష్ణ, ఎంపీడీవో యస్.శ్రీనివాస రావు దొర, సిడిపిఓ సంధ్యారాణి, పిహెచ్ఓ కె.చిట్టిబాబు, పిఏఓ ఎల్.రాం బాబు, ఏడిఏలు సిహెచ్.కె.వి.చౌదరి, కె.సావిత్రి, వెలుగు డిపిఎం అపర్ణ, ఏయ ంఓ విజయభాస్కర్, డిప్యూటీ తాసిల్దారు త్రిమూర్తులు, శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి.వెంకటరమణ, సాయి సతీష్, సుబ్బారావు, మల్లికార్జునరావు, నాగరాజు,డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం సూపరింటెండెంట్ బి.కిషోర్ పాల్గొన్నారు.

## డయిల్ యువర్ కమీషనర్‌కు 9 వినతులు

- ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 17 వినతులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సోమవారం నిర్వహించిన డెయిల్ యువర్ కమీషనర్ కార్యక్రమానికి ఇంజనీరింగ్ సమస్యలు ఐదు, ప్రజారోగ్య విభాగానికి నాలుగు, హార్టికల్చర్ ఒకటి, మొత్తంగా 9 వినతులు అందాయి, ప్రజా సమస్యలు పరిష్కార వ్యవస్థ కు 17 వినతులు అందినట్లు అదనపు కమిషనర్ కే.టీ.సుధాకర్ తెలిపారు. కాగా ఇంజనీరింగ్ విభాగమునకు సంబంధించి-7, పట్టణ ప్రణాళిక విభాగానికి ఆరు వినతులు, రెవెన్యూ విభాగానికి మూడు వినతులు, ప్రజా ఆరోగ్య విభాగమునకు ఒకటి కలిపి మొత్తంగా 17 వినతులు అందాయన్నారు. వాటిని సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు.సదరు కార్యక్రమంలో నగరపాలక సంస్థ విభాగాధిపతులు హాజరు అయినారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




**చింతూరు,మేజర్‌న్యూస్:** చింతూరు మండల కేంద్రంలోని సోమ వారం ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీలో పాల్గొన్న సూపర్నెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ తల్లులు మరియు నవజాత శిశువులు ఆరోగ్యంమరియు మనుగడను పెంపొందించడానికి, నివారించదగిన ప్రసూతి మరియు శిశు మరణాల గురించి అవగాహన పెంచడానికి ప్రపంచవ్యాప్తంగా పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదు, ఏ బిడ్డ జన్మిస్తూ మరణించకూడదు అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్ అందరికీ ఆరోగ్యం అనే థీమ్ ఎంచుకుంది అన్నారు. పరిశుభ్రమైన నీరు మరియు పారిశుధ్యం అందుబాటులో ఉందని, పోషకాహారం మరియు ఆహార భద్రత గురించి, మానసిక ఆరోగ్యం మరియు శ్రేయస్సు గురించి, వాతావరణ మార్పు మరియు పర్యావరణం ఆరోగ్యం గురించి, ఆరోగ్య సంరక్షణ యాక్సెస్ మరియు భరించగలిగే సామర్థ్యం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసత్యదేవుని వార్షిక దివ్య కల్యాణ మహోత్సవ పోస్టల్ విడుదల



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీ స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాలకు సంబంధించిన పోస్టల్ దేవస్థానం అధికారులు విడుదల చేశారు. 07.05.2025 వైశాక శుద్ద దశమి బుధవారం నుండి 13.05.2025 బహుళ పాడ్యమి వరకు ఈ కళ్యాణ మహోత్సవాలు జరిపించుటకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఐవి. రోహిత్, కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు, ఏఈఓ కొండలరావు, దామోర్ల కృష్ణారావు, వ్రత పురోహితుడు చామర్తి కన్నబాబు, పిఆర్ఓ విభాగం గణపతి, వైదిక సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతతో...అన్నదాతకు ఖ్యాతి

**– ఆ దిశగా చర్యలు – జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** వ్యవసాయ సాగుకు ఆధునిక సాంకేతికతను జోడిస్తూ డ్రోన్ టెక్నాలజీతో అన్న దాతకు ఆసరాగా నిలవాలని ప్రభుత్వం దృష్టి సారించి ఆ దిశగా చర్యలు వేగవంతం చేసిందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో అభ్యుదయ రైతులు డ్వాక్రా సంఘాల సభ్యులు వ్యవసాయ డిగ్రీ పొందిన విద్యార్థులు మూడు కేటగిరీలలో 134 మందికి కర్నూలు ట్రిపుల్ ఐటీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ సాంకేతిక ప్రతినిధులు కృష్ణ నాయక్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు చేపట్టనున్న వ్యవసాయ రంగంలో డ్రోన్లు వినియోగంపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కోనసీమ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించి శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. వ్యవసాయం పనులు మరింత సులువుగా చేపట్టేలా ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. మూడు నెలల క్రితమే ప్రోగ్రాం డిజైన్ చేశామని తెలిపారు మండలానికి ఆరుగురు చొప్పున శిక్షణ కొరకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ముందుగా వ్యవసాయ సాగు క్షేత్రాలను ఆశించిన క్రిమి కీటకాలను ఈ డ్రోన్లు ఫ్లయింగ్ కెమెరాల ద్వారా గుర్తించి విశ్లేషించడం జరుగుతుందని, తదుపరి వాటి నివారణ కొరకు పురుగు మందులు డ్రోన్ల ద్వారా సులభతరంగా పిచికారి చేయడం జరుగుతుం దన్నారు. వ్యవసాయ రంగంలో ఖర్చులు తగ్గించుకునేందుకు డ్రోన్ల వినియోగం పెంచుకోవలసిన ఆవశ్యకత ప్రభుత్వం గుర్తించి ఆ దిశగా చర్యలు చేపట్టిందన్నారు. మానవ వనరుల లభ్యత తగ్గటం, కూలీల ధరలు అమాంతంగా పెరగడంతో ఎకరా పొలంలో క్రిమిసంహారక మందులు, ఎరువుల పిచికారీకి అవుతున్న ఖర్చు అక్షరాలా రూ.2 వేలు అదే డ్రోన్ల ద్వారా అయితే డబ్బులు ఆదా అవడంతోపాటుగా సమయం కూడా కలిసి వస్తుందన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల తయారీ, వినియోగం ఫ్లయింగ్ వంటి అంశాలలో ఐదు రోజులు పాటు క్షుణ్ణంగా తర్ఫీదును ఇస్తారన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు జారీ చేస్తారన్నారు. తదుపరి డ్రోన్ పైలెట్ లైసెన్సులు జారీ చేస్తారన్నారు. ఈ డ్రోన్ ఖరీదు రూ.1,80,0 00 వరకు ఉంటుందన్నారు. తొలుతగా స్థానిక జీఎంసి బాలయోగి స్టేడియం నందు ప్రయోగాత్మకంగా డ్రోన్ ఫ్లయింగ్ విధానాలపై అవగాహన పెంపొందించి తదుపరి వ్యవసాయ క్షేత్రంలో అవగాహన కల్పిస్తారన్నారు. వీటిపై బేసిక్ స్థితిగతులు ఆపరేటింగ్ విధి విధానాలపై క్షుణ్ణంగా అవగాహన పెంపొందించుకోవాలని, ఎటువంటి సందేహాలు ఉన్న బృంద సభ్యుల ద్వారా నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో వీటి వినియోగం ద్వారా ప్రయోజనాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. వ్యవసాయంలో డ్రోన్లు తనదైన ముద్ర వేస్తున్నాయని ప్రధానంగా మానవ వనరుల కొరతతో కొందరు రైతులు డ్రోన్ల వినియోగంపై ఆసక్తి చూపుతున్నారన్నారు. పంటలపై ఆశించే పురు గులు, తెగుళ్ల నివారణకు పిచికారీ చేసే మందులను వాటి ద్వారా స్ప్రే చేస్తే తక్కువ ఖర్చు, సమయం ఆదా అవుతుందన్నారు. డ్రోన్ సాంకేతిక నిపుణులు కృష్ణ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కోనసీమ జిల్లాలో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, డ్రోన్ తయారీ ఎగురవేసే విధానంపై శిక్షణ ఉంటుందన్నారు. డిఆర్డిఏ పిడి సాయినాథ్ జై చంద్ర గాంధీ మాట్లాడుతూ తొలి దశలో 8 డ్రోన్లను జిల్లా సమాఖ్య నిధుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, జిల్లా సమాఖ్యల ఆధ్వర్యంలో వీటిని శిక్షణ పొందిన డ్వాక్రా సంఘాల ప్రతినిధులతో వినియోగించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు,డిపిఎం గణపతి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేసిన సేవలు ద్వారా ఉద్యోగికి గుర్తింపు - ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలంలో తాడి కోన, గోడితిప్ప గ్రేడ్ –5 కార్యదర్శులుగా పనిచేస్తున్న వీరబాబు, రవిరాజు లు గ్రేడ్ –4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి పొంది సోమవారం రిలీవ్ అయిన సందర్భంగా ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిద్దరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఉద్యోగి విధి నిర్వహణలో చేసిన సేవలు గుర్తింపు తెస్తాయన్నారు. వేరే జిల్లాకు వెళ్తున్న వీరు అక్కడ బాగా పనిచేసి ప్రజల, అధికారుల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏఓ బి.లక్ష్మణరావు, సిబ్బంది కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, ప్రసాద్, సత్యనారాయణ, సాయి బాబు, కనకమ్మ, మల్లాయమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలి





**– పిజిఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ప్రతి అధికారి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంపై పూర్తి అవగాహన పెంపొందించుకొని ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరిస్తూ ప్రజా సంతృప్తి స్థాయిలను మెరుగుప రచాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి డీఆర్వో రాజకుమారి, డిఆర్డిఏ పిడి సాయి నాథ్ జయచంద్ర గాంధీ, డ్వామా పిడి ఎస్.మధుసూదన్, ఎస్డిసి కృష్ణమూర్తి అర్జీదారుల నుండి సుమారుగా 300అర్జీలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ ప్రజా సంతృప్తే కొలమానంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఒకసారి సమర్పించిన అర్జీ మరలా అదే అంశంపై పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. నిర్ణీత సమయంలో ప్రజా ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించి గడువు దాటిన అర్జీలు లేకుండా అప్రమత్తంగా వ్యవహరిం చాలన్నారు. ప్రజలకు అంది స్తున్న సేవల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎ స్.ను నిర్లక్ష్యం చేయకుండా ప్రజలు పెట్టుకున్న అర్జీలను, ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరి స్తూ సంతృప్తి స్థాయిలు పెంచాలని ఆదేశించారు. ప్రతిరోజు పి.జి. ఆర్.ఎస్. ఫిర్యాదుల కొరకు అధికారులు, ఉద్యోగులు నిర్ణీత సమయం కేటాయించి వాటిని పరిష్కరించాలన్నారు. రాష్ట్రస్థా యిలో పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంపై నిత్యం పై స్థాయి నుండి కింది స్థాయి వరకు సమీక్షిస్తున్నా రన్నారు. ప్రజలకు అందించవలసిన సేవలో భాగంగా వారు పెట్టుకున్న అర్జీలు ఫిర్యాదులపై పిజిఆర్ఎస్ వెబ్సైట్ ద్వారా నిత్యం పరిశీలిస్తూ నిర్ణీత సమయంలో పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వారంలో మూడు సార్లు సుదీర్ఘంగా జిల్లా నోడల్ అధికారులతో పిజిఆర్ఎస్ కార్యక్ర మాలపై సమీ క్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారించి సమస్యకు సూటిగా పూర్తిస్థాయిలో పరిష్కారం అందించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, డిపిఓ శాంతి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి.జ్యోతిలక్ష్మి దేవి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ కార్తీక్, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు,ఏవో కాశీ విశ్వేశ్వరరావు, డిఐపి ఆర్ఓ కె.లక్ష్మీనారా యణ, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, జిల్లాస్థాయి పాల్గొన్నారు.

## ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం నా వంతు కృషి చేస్తా

**– వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలి**
**– ఎమ్మెల్యే సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కొత్త పేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావుల పాలెం బాలుర ఉన్నత పాఠశాలలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం మరియు యువ నాయకులు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధి, ఉద్యోగ అవకా శాల శిక్షణా తరగతుల కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యానంద రావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 60 మంది నమోదు చేసుకున్నారని నిరుద్యోగులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా తొమ్మిది రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కేవీ సత్యనారాయణ రెడ్డి, గుత్తుల రాంబాబు, పాలూరి సత్యానందం మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరియాదాసుకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎం.మరియాదాసు సిద్ధాంత వ్యాసం "ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఆర్టిఫాక్ట్స్ రిమూవల్ మెథడ్స్ ఇన్ ఈఈజి సిగ్నల్ యూజింగ్ కన్వొల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్స్" జెఎన్‌టియుకె అధికారు లచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరి ంగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. ఎం.మరియా దాసు తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడ జెఎన్‌టియుకె యూనివర్శిటీ ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ మరియు విజయవాడలోని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.ఎం.పద్మజ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## డి.లక్ష్మీ శ్రీనివాసులుకి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు డి.లక్ష్మీ శ్రీనివాసులు సిద్ధాంత వ్యాసం "ఏ నోవల్ డీప్ లెర్నింగ్–బేస్డ్ అప్రోచ్ ఫర్ క్లస్టరింగ్ బిగ్ డేటా" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరి ంగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. డి.లక్ష్మీ శ్రీనివాసులు తన సిద్ధాంత వ్యాసాన్ని విజయవాడలోని వీఆర్ సిద్ధార్థ ఇంజనీ రింగ్ కాలేజీ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.కె.సువర్ణ వాణి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## మార్కెట్ కమిటీ సభ్యునిగా పసుపులేటి సాల్మన్ రాజ్



**చింతూరు, మేజర్ న్యూస్ :** మార్కెట్ కమిటీ సభ్యులుగా చింతూరు మండలానికి చెందిన పసుపులేటి సాల్మన్ రాజ్ ను అధికారికంగా ఎంపిక చేసినట్లు మార్కెట్ కమిటీ సూపర్వైజర్ కే.నాగభూషణం సోమవారం నియామక పత్రాన్ని అందజేసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు తెలుగుదేశం మండలాధ్యక్షుడు ఇళ్ల చెన్నారెడ్డి, ముత్యాల శ్రీరామ్, ప్రచార కార్యదర్శి శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈకార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల రాజమహేంద్రవరములో నిర్వహించ డమైనది. ప్రతి సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజల ఆరోగ్య అభివృద్ధే ముఖ్యోద్యేయంగా ఒక నినాదాన్ని ఇవ్వటం ఆచారంగా ఉంది. అదేవిధంగా ఈ సంవత్సరం 2015లో "ఆరోగ్యకర ఆరంభా లు- ఆశాజనక భవిత్వాలు" నినాదాన్ని కార్యాచరణ దిశలో ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకుని వెళ్లాలని ప్రిన్సిపాల్ డాబి.సౌభాగ్య లక్ష్మీ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం స్థానికప్రభుత్వ సామాన్య ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ నందు "డిపార్టు మెంటు ఆఫ్ కమ్యూనిటీ మెడి సిన్ ఆధ్వర్యంలో నిర్వహించి, ఆ సమావేశానికి ముఖ్య అతిథిగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా బి. సౌభాగ్య లక్ష్మి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మంచి ఆరోగ్యం. కావాలంటే ఆరోగ్య కర అలవాట్లు ఉండాలని ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ పౌష్టికాహారం తీసుకొని, వత్తిడి లేని జీవితాన్ని గడపాలని ఉద్బోదించారు. ఈ కార్యక్రమములో భాగంగా ఈ మధ్యనే జిల్లా కలక్టరు గారి చేతుల మీదుగా ప్రారంభించిన " సౌభాగ్య రక్త మిత్ర" గ్రూపు సభ్యులు ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా స్వచ్ఛంద రక్తదానం ప్రథమ క్యాంప్ నిర్వహించడమైనది. ఈ స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమ విశిష్టత, అవసరం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా బి. సౌభాగ్య లక్ష్మి ప్రిన్సిపాల్ వివరిస్తూ, రక్తదానం చేసిన విద్యార్థులను, ఫాకల్టీ , సిబ్బందిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ రక్తదాన ప్రాముఖ్యత తెలుసు కోవాలని రక్తదానం ప్రాణదానం అని తెలుపుతూ, ఒక్కరూ రక్త దానం చేస్తే ముగ్గురికి ప్రాణ దాతలు కావచ్చు అని వివరించినారు. ఈ కార్య క్రమములో 'మొత్తం "30" మంది రక్తదానాన్ని చేయడం జరిగింది. వీరిలో అత్యంత ప్రాముఖ్యత కలిగి, అసాధారణ గ్రూపులు అయిన ఏబీ పాజిటివ్, ఓ నెగిటివ్ కలిగిన వారు కూడా రక్తాన్ని దానం చేయడమైనది.ఈ కార్యక్రమములో కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు అధిపతి శ్రీనివాస నాయక్ తమ అధ్యక్షోపన్యాసంలో రక్తదానం చేస్తే భగవంతుని ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయని ,రోగులకు అవసరం అయినప్పుడు రక్త దానం చేసి ప్రాణదాతలు కావచ్చు అన్నారు. మైబయాలజి విభాగపు అధిపతి మజ్జి భారతి మాట్లాడుతూ ఎవరెవరు ఎన్ని సార్లు, ఎంత వ్యవధితో రక్త దానం చేయవచ్చో తెలియజేశారు. అసోసియేట్ ప్రొఫెసర్ డా పి. సుశీల, డా దివ్య శ్రీ , బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా.సుజాత , సహాయ సంచాలకులు డా సూర్యా రావు, వైద్య విదార్థులు,ఫాకల్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీ.ఆర్. ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో జాబ్‌మేళా

**- 35 మంది ఎంపిక**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పీ.ఆర్. ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మావూరి తిరుపతి రెడ్డి అధ్యక్షతన ఐటీసీ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ మల్టీ నేషనల్ కంపెనీ హైదరాబాద్ వారిచే వికాస మరియు వృత్తి విద్యా జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో జిల్లాలో వివిధ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలకు చెందిన 35 మంది విద్యార్థినీ విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. వీరందరికీ ఐటీసీ హెచ్ఆర్ మేనేజర్ సూర్య భగవాన్, వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ లచ్చారావు, కళాశాల ప్రిన్సిపాల్ మావూరి తిరుపతిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు.

ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన తర్వాత టెక్నికల్ స్థాయిలో చాలా ఉద్యోగాలు వస్తున్నాయని, విద్యార్థులు 19 సంవత్సరాల వయసులోనే 1 సంవత్సరం అప్రెంటిస్ కాలానికి సుమారు 13 వేల రూపాయలు రావడం, అప్రెంటిస్ పూర్తయ్యాక వారిని పూర్తి స్థాయి ఆపరేటర్‌గా నియమించడం చాలా అభినందనీయమని, ప్రతి సంవత్సరం కళాశాలలో జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనికి హెచ్ఆర్ భగవాన్ స్పందిస్తూ వీరికి



ఆపరేటర్‌గా ప్రమోట్ అయ్యాక సుమారు 25 వేల రూపాయలు వస్తాయని, ప్రతి సంవత్సరం కళాశాలలో జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు పిల్లి వి.శివ ప్రసాద్, నిరంజన్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతి కోసమే పల్లె పండుగ కార్యక్రమం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**- 2.3 కోట్లతో నిర్మించిన రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** మండలంలోని జగపతినగరం గ్రామపంచాయతీ పరిధిలోని జగపతినగరం, కిర్లంపూడి, చిల్లంగి గ్రామాల్లో రెండు కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సోమవారం ప్రారంభించారు. రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన జ్యోతుల నెహ్రూకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే రోడ్లు నిర్మాణం కీలకమని, ప్రణాళిక బద్ధంగా మండలంలో అభివృద్ధిని చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని రోడ్లను, డ్రైన్లను నిర్మించుకొని జగపతినగరం పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వం వచ్చిన పది మాసాలలోనే దాదాపు 70 కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాన్ని నియోజకవర్గంలో చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వంలో కనీసం 7 కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. మరోవైపు సంక్షేమంలో భాగంగా పెన్షన్లను పెంచి ఇవ్వడం జరుగుతుందని, ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని, వచ్చే ఏడాది పాఠశాల తరగతులు ప్రారంభం కాగానే ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పేరిట ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మంది తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం ద్వారా పథకాన్ని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా చిన్న బాబు, కిర్లంపూడిమండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్, ఎండిఓ హరికృష్ణ, పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్, జేఈ నారాయణమూర్తి, కూటమి నాయకులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు పరికరాలు అందించిన జెసి



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రం రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో ఆరుగురు దివ్యాం గులకి అవసరమైన పరికరాలు అందచెయ్యడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలియ చేశారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పి జి ఆర్ ఎస్‌లో ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ, లాలాచెర్వు, రాజమహేంద్రవరం వారి సౌజన్యంతో పల్లిక సతీష్ కుమార్ - రాజమండ్రి , నిమ్మల్ల వెంకటేష్- కొవ్వూరు, రేలంగి దుర్గారావు - గౌరీపట్నం, కె.సంధ్యా వతి - బొమ్మూరు కృత్రి మ అవయాలు (లింబ్స్) , భావన శ్రీను - రాజమండ్రి క్రక్స్ , వనం వీర బాబు - క్రక్స్ & వీ చాట్‌లను అంద చెయ్యడం జరిగింది.

# ఆదిత్య ఫార్మసీ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సదస్సు

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం, సూరంపాలెం, ఆదిత్య ఫార్మసీ కాలేజీలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కాకినాడ మెడికోవర్ హాస్పిటల్, సహకారంతో, "హెల్దీ బిగినింగ్స్ అండ్ హోప్‌ఫుల్ ఫ్యూచర్స్" అనే అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా మెడి కోవర్ హాస్పిటల్‌కు చెందిన డా.కె.వంశీకృష్ణ (ఎండి, జనరల్ మెడిసిన్) ముఖ్య అతిథిగా హాజరై, ఈ వేసవి కాలానికి తీసుకోవ లసిన జాగ్రత్తలపై మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి పై విలువైన సమాచారాన్ని అందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డా.డి.సతీష్ కుమార్, డా. వంశీ కృష్ణకు దుశ్శాలువా జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సుజియా, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

**- ఈ వారం అన్నా క్యాంటీన్ కు ఆర్థిక సహాయం అందించిన దాత మహా టీవీ రిపోర్టర్ కొత్త సతీష్**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట గ్రామానికి చెందిన మహా టీవీ జగ్గంపేట నియోజకవర్గం రిపోర్టర్ కొత్త సతీష్ జన్మదినం సందర్భంగా కొత్త సతీష్ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు సీనియర్ రిపోర్టర్ కొత్త సతీష్ జన్మదినం పురస్కరించుకుని వారి ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి, కోడూరి రమేష్, గారపాటి మధు, కృష్ణమో హన్, ఫుర్రె వీరబాబు పలువురు రిపోర్టర్లు పాల్గొన్నారు.

# ఆలయన్స్ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన & ఆరోగ్య తనిఖీ శిబిరం





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా, కాకినాడలోని గోకులం సమీపంలోని ప్రజా విద్యాలయంలో అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ్ ఆరోగ్య అవగాహన మరియు వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించింది.పిల్లలలో ఆరోగ్య స్పృహను పెంపొందించడం మరియు అవసరమైన చోట ముందస్తు వైద్య జోక్యాన్ని అందించడం ఈ చొరవ లక్ష్యం. 100 మందికి పైగా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మరికొంత మంది విద్యార్థులను ప్రత్యేక చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యాధికారి డాక్టర్ వడ్డి రోజా మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల పోషకాహారం, ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించడం వంటి వాటి ప్రాధాన్యతను నొక్కి చెప్పారు. దంతవైద్యురాలు డాక్టర్ రేఖాదేవి విద్యార్థులకు నోటి పరిశుభ్రత విధానాలపై అవగాహన కల్పించారు మరియు దంత సంరక్షణ వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలను వివరించారు. ఎర్లీ ఇంటర్వెన్షన్ స్పెషలిస్ట్ మరియు స్పెషల్ ఎడ్యుకేటర్ అయిన బి.సుధాకర రెడ్డి, ప్రారంభ దశలోనే అభివృద్ధి జాప్యాలను గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన సెషన్‌ను నిర్వహించారు. అతను పిల్లలతో ఇంటరాక్ట్ అయ్యాడు మరియు అటువంటి విద్యార్థులను ఎలా సమర్థవంతంగా ఆదుకోవాలో ఉపాధ్యాయులకు సూచించార క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ల రత్నారావు మాట్లాడుతూ సమాజ సంక్షేమానికి క్లబ్ కట్టుబడి ఉందని, పాఠశాల విద్యార్థుల శ్రేయస్సు కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. పాస్ట్ జిల్లా గవర్నర్ అలై. కొవ్వూరి ముని రెడ్డి మాట్లాడుతూ.. అలయన్స్ క్లబ్ కాకినాడ శరవణ్ ఇలాంటి అర్థవంతమైన సమాజ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుండడం హర్షణీయ మన్నారు. క్లబ్ఎక్స్‌టెన్షన్ చైర్మన్ అలై.దిలీప్‌కుమార్‌సథనాని ప్రసంగిస్తూ, ఆరోగ్యకరమైన మరియు మరింత అవగాహన కలిగిన సమాజాన్ని నిర్మించడంలో క్లబ్‌ల పాత్రనునొక్కి చెప్పారు. వైద్య బృందం, పాఠశాల సిబ్బంది కృషిని ఆయన అభినందించారు. ప్రజా విద్యాలయం కార్యదర్శి వాకలంక రామకృష్ణ ఈ కార్యక్రమం నిర్వహ ణకు సంపూర్ణ సహకారం అందించి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలై. డి.రామకృష్ణ, క్లబ్ సెక్రటరీ అలై. దామిసెట్టి శ్రీనివాసరావు, క్లబ్ కోశాధికారి అలై. ఎ.వి.ఎస్.నాథ్, క్లబ్ పిఆర్‌వో అలై. జె.కృష్ణ ప్రసాద్,అలై.వై.మురళీధర్, అలై.డి.ఎల్.శాస్త్రి, అలై.సేతు మాధవరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్ల స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**– పిఠాపురం సిపిఐ నాయకులు ఎస్. రామకృష్ణ**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పేదల ఇండ్ల స్థలాలను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ పిఠాపురం సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ పాడా కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పిఠాపురం స్థానిక పాడా కార్యాలయంలో పాడాపీడి చైత్ర వర్షిణి పి ఆర్ జి ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రీవెన్స్‌లో... యు. కొత్తపల్లి మండలం కొమరగిరి 2కి సంబంధించిన పేదల ఇళ్ల స్థలాలు పెత్తందారులు కబ్జా చేశారని, వారి మీద క్రిమినల్ చర్యలు చేపట్టాలని సోమవారం పిఠాపురం పాడా కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల ఫిర్యాదు వేదికలో భారత కమ్యూనిస్టు పార్టీ పిఠాపురం కార్యదర్శి సాకా రామకృష్ణ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆనంతరం విషయాన్ని మీడియాకు వివరించారు. గత ప్రభుత్వం కొమరగిరి 2 గ్రామాల ప్రజల ఇండ్ల స్థలాల కోసం 72 ఎకరాలు కొనుగోలు చేసి 31 ఎకరాలు లేఔట్ లు వేశారని, మిగిలిన 41 ఎకరాలను కబ్జాదారులు ఆక్రమించుకున్నారన్నారు. సిపిఐ పార్టీగా ఈ సమస్య మీద అనేక దఫాలుగా ఫిర్యాదులు చేయడం జరిగిందని, ఇంతవరకు కబ్జాదారులపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని, ఇప్పటికైనా పేదల ఇళ్ల స్థలాన్ని కబ్జా చేసిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**– ఆర్డీఓ శ్రీరమణి**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలు నివారించడంతో పాటు డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అధ్యక్షతన పి.సి.పి&డిటి యాక్ట్ చట్టంపై డిప్యూటీ డిఎం&హెచ్‌ఓ డా.సరిత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం & హెచ్‌ఓ డా.సరిత మాట్లాడుతూ మొదటిసారిఈచట్ట పరిధిలోచేసిన ఏదైనతప్పుకు (అతిక్రమణకు) మూడు సం.ల జైలు శిక్ష, మరియు రూ.పదివేలు జరిమానా, రెండవ సారి ఈ చట్ట పరిధిలో చేసిన ఏదైన తప్పుకు 5 సం.ల వరకు జైలు శిక్ష, రూ.50వేలు జరిమానా విధించబడునని, పై శిక్షలతో పాటు వైద్యుల మొదటి అతిక్రమణకు భారత వైద్య మండలి / రాష్ట్ర వైదుల్య సంఘం నుండి న్యాయస్థానంలో ఫిర్యాదు చేయబడి, దాని పరిష్కారం కోర్టు ద్వారి జరిగే వరకు వారి పేరు మండల రిజిష్టర్ నుండి నిలిపివేయబడుతుందని మరియు నేర నిర్ధారణ జరిగితే వారి పేరు వైద్య మండలి రిజిష్టర్ నుండి 5 సం.ల వరకు తొలగించబడుతుందని డా.సరిత తెలిపారు. గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించి పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా, అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్‌లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రా సౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించడం చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె వివరించారు. పెద్దాపురం డివిజన్‌లో గుర్తింపు పొందిన 40 స్కానింగ్ సెంటర్లపై నిరంతరం డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మార్చ్ నెలలో రెండు డెకాయ్ ఆపరేషన్లు, 13 స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు డిప్యూటీ డిఎం & హెచ్‌ఓ డా.సరిత తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌లలో పి.సి. పి& డిటి చట్టానికి సంబంధించిన బోర్డులను, వాల్ పోస్టర్‌లను, ధరల పట్టిక, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబరు 18004253365 తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నట్లు ఆమె వివరించారు. లింగ నిర్ధారణ చట్టంపై గ్రామస్థాయిలో ఎ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు సంయుక్తంగా గర్భిణీ స్త్రీల గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటి సెంటర్లు, గ్రామ, వార్డు సచివాలయాలలో ఫ్లెక్సీ బ్యానర్లు ఇవ్వడం జరిగిందని, వాటి ద్వారా పిండ లింగ నిర్ధారణ చట్టంపై ప్రతీ గ్రామస్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్వచ్ఛంద సంస్థలు సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు పల్లా వాసవీ, అడ్వకేట్ సత్య రవికుమార్,లోక్ అదాలత్ సభ్యులు కందుల వెంకటా చలం, ప్రభుత్వ వైద్యులు డా.ఎల్.అనూషరాయ్, పి.సత్యవంశీ, జె.రాజేశ్వరి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఆర్డీఓ కె.శ్రీరమణి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ స్టూడెంట్ కిట్స్ స్టాక్ రూమ్ పరిశీలన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పాఠశాల పునః ప్రారంభం నాటికి రాష్ట్రంలో పాఠశాల స్థాయి విద్యార్థులందరికీ డాక్టర్ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్టూడెంట్ కిట్స్ అందిస్తామని రాష్ట్ర పరిశీలకులు బి.భారతి పేర్కొన్నారు .ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న బాలబాలి కులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు బ్యాగులు బెల్టు బూట్లు డిక్షనరీలు తదితర వస్తువులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. 2025 26 విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే కిట్లను పంపిణీ చేస్తామన్నారు. సామర్లకోట జి.టి.డబ్ల్యూ.ఏ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్‌ను సోమవారం జిల్లా సీఎంవో మరియు మం డల విద్యా శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.సమగ్ర శిక్ష క˘మ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సీఎమ్ఓ పాల్గొన్నారు. ఈ కార్యక్ర˘మంలో మండల టీం హెడ్ ఎంఈఓ2 పి పుల్లయ్య,ఎంఈఓ 1వై.శివ రామకృష్ణయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, మండల కమిటీలో ఉన్న ఆఫీస్ స్టాప్,సీఆర్పీలు,మరియు పార్ట్‌టైం ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

# ఇళ్ల అప్పారావును పరామర్శించిన జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట మండలం గోవిందపురం గ్రామ నాయకులు ఇళ్ళ అప్పారావు కాపు తమ్ముడు వరాలయ్య ఇటీవల స్వర్గస్తులైనారు అని తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నాయకులు బాబు ,మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, మండపాక బాపన్నదొర ఇతరులు పాల్గొన్నారు.

## బిజెపి జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని, పొలమూరు గ్రామంలో ఏర్పాటుచేసిన భారతీయ జనతా పార్టీ జెండాను సోమవారం స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి పార్టీ అని, బిజెపితోనే దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి పరుగులు తీస్తుందని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కోటమ నాయ కులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీ కోసంలో ప్రజల నుంచి 23 అర్జీలు



**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిచిన"పి జి ఆర్ ఎస్ – మీ కోసం" లో ప్రజల నుంచి 23అర్జీలను స్వీకరించడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ తెలియ చేశారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది.

ఈ సందర్భంగా కేతన గార్గ్ మాట్లాడుతూ, నగర పాలక సంస్థ పరిధిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు కల్పించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.